RNI: TELTEL12215
https://www.youtube.com/@PrabhathaSuryuduNews
https://www.facebook.com/prabhathasuryudu

# ప్రభాత సూర్యుడు

నిజం దాగదు.. వార్త ఆగదు
జాతీయ తెలుగు దినపత్రిక
www.prabhathasuryudu.com

తెలంగాణ | ఎడిటర్ : చెరుకు ఉపేందర్ | ఆదివారం | 4.8.2024
సంపుటి : 1 | సంచిక : 339 | పేజీలు : 4 | వెల : రూ. 5/-

## మద్యం మత్తులో ర్యాష్ డ్రైవింగ్

### - కారు ఢీకొని బాలుడు మృత్యువాత

హైదరాబాద్, (ప్రభాత సూర్యుడు) : గోల్కొండ ఇబ్రహీం బాగ్‌లో కారు బీభత్సం సృష్టించింది. అతివేగంగా దూసుకొచ్చిన కారు ఓ బాలుడి ప్రాణాలు తీసింది. డిగ్రీ చదువుతున్న యువకుడు మద్యం మత్తులో ర్యాష్ డ్రైవింగ్ చేసి ఓ ప్రాణాన్ని బలితీసుకోగా మరో ఇద్దరికి తీవ్రగాయాలు అయ్యాయి. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. గోల్కొండ ఇబ్రహీంబాగ్‌లో ఏడేళ్ల బాలుడు, తల్లిదండ్రులు ద్విచక్రవాహనం పై వెళ్తున్నారు. అయితే అదే సమయంలో సన్ సిటీ నుంచి ఇబ్రహీంబాగ్ వైపు శ్రీనాథ్ అనే యువకుడు తన కారులో వస్తున్నాడు. ఫుల్‌గా మద్యం సేవించిన యువకుడు రాంగ్ రూట్‌లో వెళ్లి అతివేగంగా ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టాడు. దీంతో బాలుడు సూర్య 2లో

### పేదోడి ఆలోచనకు అనుగుణంగా

## ఇండస్ట్రియల్ పార్కు



జయశంకర్ భూపాలపల్లి (ప్రభాత సూర్యుడు) : పేదోడి ఆలోచనకు అనుగుణంగా గాంధీనగర్ ఇండస్ట్రీయల్ పార్కు ఏర్పాటు చేస్తున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ప్రజలదీవెనలతో రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇందిరమ్మ రాజ్యం వచ్చిందని చెప్పారు. అభివృద్ధి, సంక్షేమం తమ ప్రభుత్వానికి రెండు రెండు కళ్లు, జోడెడ్ల లాగా సాగుతున్నాయని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పిన మాట ప్రకారం రైతు రుణమాఫీ, రైతు భరోసా, పంటకు ఇన్స్‌రెన్సు, విత్తనాలకు సబ్సిడీ ఇస్తూ 2లో



## సీఎం రేవంత్‌తో

# ఆనంద్ మహీంద్రా భేటీ

హైదరాబాద్, (ప్రభాత సూర్యుడు) : తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డితో మహీంద్ర గ్రూపు చైర్మన్ ఆనంద మహీంద్ర సమావేశమయ్యారు. తెలంగాణలో కొత్తగా ఏర్పాటు చేయబోయే స్కిల్ యూనివర్సిటీలో ఆటోమేటివ్ విభాగాన్ని తీసుకోనున్నట్టు ఆయన తెలియజేశారు. జూబ్లీహిల్స్‌లో సీఎం నివాసంలో ఈ సమావేశం జరిగింది. రాష్ట్రంలో పెట్టుబడుల విషయంపై కూడా ఇద్దరి మధ్య చర్చలు జరిగాయి. స్కిల్ వర్ఇసటిలో భాగం కానున్నట్లు ఆనంద్ మహీంద్రా తెలిపారు.

## శ్రీశైలంలో పర్యాటకుల సందడి

- ప్రాజెక్ట్ అందాలు వీక్షించేందుకు భారీగా రాక
- వాహనాలతో పదికిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్



శ్రీశైలం, (ప్రభాత సూర్యుడు) : శ్రీశైలం జలాశయం పదిగేట్లను ఎత్తడంతో ఆనకట్టకు సందర్శకుల తాకిడి పెరిగింది. వారంతం కావడంతో శనివారం తెలుగు రాష్ట్రాలతో పాటు వివిధ ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున 2లో

### కొవ్వాడ ఎర్ర కాలువలను

## ఆధునీకరణ

- కేంద్ర నిధులకోసం ప్రయత్నిస్తా
- ఎంపి పురంధేశ్వరి వెల్లడి



రాజమండ్రి, (ప్రభాత సూర్యుడు) : కొవ్వాడ ఎర్ర కాలువలను ఆధునికీకరించడానికి అవసరమైతే కేంద్ర నిధులను తీసుకుని వస్తానని.. ఏపీ బీజేపీ అధ్యక్షురాలు, రాజమహేంద్రవరం ఎంపీ పురందేశ్వరి పేర్కొన్నారు. ఎర్ర కాలువ, కొవ్వాడ కాలువ, తాడిపూడి కాలువ వల్ల రైతులు ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. కాలువల వల్ల రైతులు ఇబ్బంది పడకుండా శాశ్వత పరిష్కారం కోసం చూస్తున్నామన్నారు. ప్రస్తుత సీజన్‌లో తుఫాను అధిక వర్షాల ప్రభావంతో 2300 ఎకరాలు ముంపునకు గురయ్యాయన్నారు. ప్రతి సంవత్సరం తుఫాన్ వల్ల 5000 ఎకరాలు రైతులు నష్టపోతున్నారని పురందేశ్వరి పేర్కొన్నారు. పంట నష్టం వివరాలను అధికారులు అంచనా వేస్తున్నారని తెలిపారు. రైతులు నష్టపోకుండా శాశ్వత పరిష్కారానికి ప్రణాళిక 2లో

### సిద్దిపేట జిల్లాలో అడుగంటుతున్న

## ప్రాజెక్టులు

- మిడ్ మానేరు నుంచి నీటిని పంపింగ్ చేయండి
- మంత్రి ఉత్తమ్‌కుమార్‌కు హరీష్ రావు లేఖ



హైదరాబాద్, (ప్రభాత సూర్యుడు) : సిద్దిపేట జిల్లాలోని ప్రాజెక్టులు అడుగంటిపోతున్నాయని, జలాశయాల్లో నీళ్లు లేక, వర్షాలు రాక రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారని హరీశ్‌రావు అన్నారు. పంటలు వేయాలా? వద్దా అనే అయోమయంలో రైతులు ఉన్నారని చెప్పారు. మిడ్‌మానేరు నుంచి నీటిని పంపింగ్ చేసేలా అధికారులకు ఆదేశాలు ఇవ్వాలంటూ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి లేఖ రాశారు. గతేడాది ఆగస్టులో ఆయా జలాశయాల్లో నీరు నిల్వ ఉన్నదని పేర్కొన్నారు. 'సిద్దిపేట జిల్లాలోని అన్నపూర్ణ (అంతగిరి) రిజర్వాయర్, రంగనాయక సాగర్, మల్లన్న సాగర్, కొండ పోచమ్మ సాగర్‌లు పూర్తిగా నీళ్లు లేక రిజర్వాయర్లు అడుగంటి పోయే 2లో

### తెలంగాణలో పలువురు

## ఐఏఎస్‌ల బదిలీ

### - ఎస్సీ డెవలప్‌మెంట్ కమిషనర్‌గా టికె శ్రీదేవి

హైదరాబాద్, (ప్రభాత సూర్యుడు) : తెలంగాణలో మరోసారి పలువురు ఐఏఎస్ అధికారులను ప్రభుత్వం బదిలీ చేసింది. ఎనిమిది మందిని బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. వికాస్ రాజ్‌కు ప్రభుత్వం కీలక బాధ్యతలు అప్పగించింది. ఆయనను రవాణా, హౌసింగ్ జనరల్ అడ్మినిస్ట్రేషన్ ప్రత్యేక కార్యదర్శిగా నియమించింది. స్మార్ట్ గవర్నెన్స్‌తోపాటు కేంద్రంతో కోఆర్డినేషన్ బాధ్యత ఇచ్చారు. 2లో

# సహాయం చేయండి

### బండి సంజయ్‌కు తెలుగు యాత్రికుల మెసేజ్



న్యూఢిల్లీ, (ప్రభాత సూర్యుడు) : ఉత్తరాఖండ్‌లో భారీ వర్షాలు బీభత్సం సృష్టిస్తున్నారు.కేదార్‌నాథ్‌ప్రాంతంలో అయితే కుండపోతగా వర్షాలు కురుస్తున్నాయి. దీంతో కేదార్‌నాథ్‌కు వెళ్లిన అనేక మంది యాత్రికులు వర్షాలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్న పరిస్థితి. అలాగే పలువురు తెలుగు యాత్రికులు కూడా కేదార్‌నాథ్ వద్ద వరదల్లో చిక్కుకున్నట్లు తెలుస్తోంది. క్లౌడ్ బరస్ట్, భారీ వర్షాల కారణంగా నడక మార్గం దెబ్బతిన్నది. గౌరీకుండ్ – కేదార్‌నాథ్ మధ్య 13 చోట్ల మార్గం విధ్వంసమైంది. దీంతో పలువురు యాత్రికులు ఎక్కడికక్కడ 2లో

### అసెంబ్లీలో కావాలనే

## రెచ్చగొట్టారు

### - ఎమ్మెల్యే దానం నాగేందర్ వెల్లడి



హైదరాబాద్ (ప్రభాత సూర్యుడు) : అసెంబ్లీలో తనను కావాలని భారాస ఎమ్మెల్యేలు టార్గెట్ చేశారని.. ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ విమర్శించారు. హైదరాబాద్ ఆదర్శ్‌నగర్‌లోని ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. శాసనసభలో హైదరాబాద్ అభివృద్ధిపై తనకు మాట్లాడే అవకాశం 2లో

### అసెంబ్లీలో బిఆర్ఎస్

## గొంతు నొక్కారు



- చర్చలకు అవకాశం లేకుండా చేశారు
- కెసిఆర్‌ను తిట్టేందుకు సభను నడిపారు
- మాజీమంత్రి వేముల ప్రశాంతరెడ్డి విమర్శలు

హైదరాబాద్, (ప్రభాత సూర్యుడు) : అసెంబ్లీలో బీర్ఎస్ గొంతు నొక్కారని మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. కేసీఆర్‌ను తిట్టుడు.. గత 2లో

# సంపాదకీయం

## కోరలు చాచిన ఈ నిరుద్యోగం కనిపించలేదా?

జూలై 23, 2024న గౌరవనీయ ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ 2024–25 ఆర్థిక సంవత్సరానికి వార్షిక బడ్జెట్ సమర్పించారు. మరుసటి రోజు పార్లమెంటు ఉభయ సభలలో బడ్జెట్‌పై చర్చ జరిగింది. ఆ చర్చకు జూలై 30న లోకసభలోను, జూలై 31న రాజ్యసభలోను ఆర్థిక మంత్రి సమాధానమిచ్చారు.

ఆర్థిక మంత్రి వాదన స్థూలంగా మూడు అంశాలపై ఆధారపడి ఉంది:

(1) ప్రతి మంత్రిత్వ శాఖ వ్యయాల కింద ప్రభుత్వం నిధులను మరింత మిక్కుటంగా ఖర్చు పెడుతోంది. వ్యయ పరిమాణం సుపరిపాలనకు కొలమానం అని సీతారామన్ ఉద్ఘాటించారు. పర్యవసానంగా అన్ని వర్గాల ప్రజలు 'అభివృద్ధి', 'సంక్షేమం'తో విశేషంగా లబ్ధి పొందుతున్నారు. తన వాదనను బలపరచుకోవడానికి ఆర్థిక మంత్రి కొన్ని అంకెలను వెల్లడించారు : 2013–14 (యూపీఏ ప్రభుత్వ చివరి సంవత్సరం)లో ఎంత ఖర్చు పెట్టిందిబీ 2019–20, 2023–24 (ఎన్డీఏ రెండో ప్రభుత్వ మొదటి, చివరి సంవత్సరాలు)లో ఎంత ఖర్చు పెట్టిందీ, 2024–25 ఆర్థిక సంవత్సరంలో ఎంత ఖర్చు పెట్టనున్నదీ ఆమె తెలిపారు. ఆ అంకెలు, సంవత్సరం సంవత్సరానికీ ప్రభుత్వం చేస్తున్న వ్యయం ఎంతగా పెరిగిపోతున్నదో వివరించాయి. ఉదాహరణకు వ్యవసాయ రంగంలో చేసిన వ్యయాన్ని చూద్దాం. యూపీఏ ప్రభుత్వ చివరి సంవత్సరంలో వ్యవసాయరంగానికి రూ. 0.30 లక్షల కోట్లు కేటాయించగా, ఆ కేటాయింపులు రూ. 1.52 లక్షల కోట్లు అని ఆమె పేర్కొన్నారు. ఈ మొత్తం, గత ఆర్థిక సంవత్సరం (2023–24) కేటాయింపుల కంటే రూ. 8000 కోట్లు ఎక్కువ అని ఆర్థిక మంత్రి అన్నారు. 'వ్యవసాయ రంగానికి కేటాయింపులు మేము ఏటికేడాది పెంచుతూ పోయామే కాని ఎన్నడూ తగ్గించలేదని' నిర్మలా సీతారామన్ అన్నారు. అయితే గమనార్హమైన విషయమేమిటంటే ఆ అంకెలు ప్రస్తుత ధరలలో ఉన్నాయి కాని స్థిరమైన ధరలలో లేవు. మొత్తం వ్యయంలో లేదా స్థూల దేశీయోత్పత్తి (జీడీపీ)లో ఆ వ్యయ పెరుగు దల ఎన్నో వంతుగా ఉన్నదనేదే చాలా ముఖ్యం. ఈ ఉపయుక్త విషయాల ను ఆర్థిక మంత్రి వెల్లడించనే లేదు. మరో ముఖ్యమైన విషయమేమిటంటే 2023–24 ఆర్థిక సంవత్సరంలో వివిధ మంత్రిత్వ శాఖలు కేటాయించిన నిధులను పూర్తిగా ఖర్చు పెట్టలేదు. ఎందుకు ఖర్చు పెట్టలేదో ఆర్థిక మంత్రి వివరించలేదు.

(2) నిరుద్యోగిత సమస్య లేనే లేదు. 'సక్షామ్, స్వతంత్ర, సమర్థ్' (అర్హత, స్వతంత్రత, సామర్థ్యం) అనేది తమ ప్రభుత్వ విధానమని ఆర్థిక మంత్రి చెప్పారు. దేశంలో నిరుద్యోగిత 3.2 శాతానికి తగ్గిపోయినట్టు పీరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే వెల్లడించిందని ఆమె పేర్కొన్నారు. 2014–2023 సంవత్సరాల మధ్య దేశంలో 125 మిలియన్ ఉద్యోగాలను సృష్టించినట్లు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పరిశోధక విభాగం నివేదిక వెల్లడించిందని ఆర్థిక మంత్రి తెలిపారు. అవి రెండూ ప్రభుత్వ నివేదికలే. సిఎమ్ఐఇ డేటా ఆ నివేదికల వివరాలకు విరుద్ధంగా ఉన్నది. దేశంలో నిరుద్యోగిత ప్రస్తుతం 9.2 శాతంగా ఉన్నదని ఆ ప్రతిష్ఠాత్మక పరిశోధనా సంస్థ పేర్కొంది. భారత్‌లో నిరుద్యోగులుగా ఉన్న వారిలో 83 శాతం మంది యువజనులేనని అంతర్జాతీయ కార్మిక సంస్థ (ఐఎల్ఓ) వెల్లడించింది. మరి కేవలం కొన్ని వందల లేదా కొన్ని వేల ఉద్యోగాలకు లక్షలాది అభ్యర్థులు ఎందుకు పోటీపడుతున్నారు? ఈ ప్రశ్నకు ఆర్థిక మంత్రి సమాధానమివ్వలేదు. ఈ ఉదంతాలను చూడండి. బీజేపీ పాలనలో ఉన్న ఉత్తరప్రదేశ్‌లో పోలీస్ కానిస్టేబుల్ రిక్రూట్‌మెంట్‌కు పరీక్ష నిర్వహిం చారు. 60,244 కానిస్టేబుల్ ఉద్యోగాల భర్తీకి నిర్వహించిన ఆ పరీక్షకు (16 లక్షల మంది మహిళలతో సహా) 48 లక్షల మంది అభ్యర్థులు హాజరయ్యారు. ఉత్తరప్రదేశ్ స్టాఫ్ సెలక్షన్ కమిషన్ భర్తీ చేయనున్న 7500 ప్రభుత్వోద్యోగాలకు 24,74,030 మంది దరఖాస్తు చేసుకున్నారు. నిరుద్యోగిత నిజంగా తగ్గిపోతే భర్తీ చేయాల్సిన ఉద్యోగాల సంఖ్యకు, దరఖాస్తుదారుల/అభ్యర్థుల సంఖ్యకు మధ్య అంత పెద్ద తేడా ఎలా ఉన్న ది? ఆ తేడా పోలీసు ఉద్యోగాల విషయంలో 1:80గా, క్లర్కుల విషయంలో 1:329గా ఎందుకు ఉన్నది! పోలీసు శాఖలో అతి తక్కువ స్థాయి ఉద్యో గానికి ఇంజనీర్లు, మేనేజ్ మెంట్ గ్రాడ్యుయేట్లు, లాయర్లు, పోస్ట్–గ్రాడ్యుయేట్లు సైతం ఎందుకు దరఖాస్తు చేశారు? నిరుద్యోగిత ఎంత తీవ్రంగా ఉన్నదో తెలుసుకోవాలంటే ప్రధానమంత్రి, ఇతర కేంద్ర మంత్రులు పట్టణాలు, నగరాల వీథులలో తిరగాలి. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తన సంచారాన్ని మదురై (ఆమె జన్మ స్థలం)లో ప్రారంభించి విల్లుపురం (ఆమె పాఠశాల విద్యాభ్యాసం జరిగిన పట్టణం)కు వెళ్లి, ఆ తరువాత తిరుచిరాపల్లి (కళాశాల చదువుకు ఆమె వెళ్లిన నగరం)లో ముగించాలి.

(3) యూపీఏ ప్రభుత్వాల హయాంలో కంటే మా ప్రభుత్వ హయాంలో ద్రవ్యోల్బణం రేటు మెరుగ్గా ఉన్నదని ఆర్థిక మంత్రి అన్నారు. నిర్మలా సీతారామన్ ఇంకా ఇలా అన్నారు: 'హార్వర్డ్, ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయాలలో చదువుకున్న నాయకులు యూపీఏ ప్రభుత్వాల హయాంలో ఆర్థిక మంత్రిత్వ శాఖను నిర్వహించారు. 2009–13 సంవత్సరాల మధ్య ద్రవ్యోల్బణం రెండంకెల స్థాయికి పెరగడానికి దారితీసిన ఉద్దీపన పథకాలను ఎప్పుడు, ఎలా ఉపసంహరించాలో వారికి తెలియలేదు'. ఆర్థిక మంత్రి అభియోగం సాంకేతికంగా సరైనదే. అయితే అది ఔచిత్యం లోపించిన ఆరోపణ. ఎందుకని? ఇప్పుడు దేశ ప్రజలు యూపీఏ ప్రభుత్వ పాలనలో నివశించడం లేదు. నరేంద్ర మోదీ రెండో ప్రభుత్వ పాలనలో నివశిస్తున్నారు. టొమాటో, ఉల్లిపాయలు, పొటాటో ధరలు ఏటేటా వరుసగా 30 శాతం, 46 శాతం, 59 శాతం చొప్పున పెరుగుతున్న కాలంలో నివశిస్తున్నారు.

## తెలంగాణలో పులవురు ఐఏఎస్‌ల బదిలీ

కమర్షియల్ ట్యాక్స్ శాఖ కమిషనర్‌గా ఉన్న శ్రీదేవిని షెడ్యూల్డ్ క్యాస్ట్ డెవలప్‌మెంట్ కమిషనర్‌గా బదిలీ చేసింది. సయ్యద్ అలీ ముర్తుజా రిజ్వీకి వాణిజ్య శాఖకు సంబంధించి అదనపు బాధ్యతలు అప్పగించారు. రెవెన్యూ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ జాయింట్ సెక్రటరీగా హరీష్‌ను నియమించింది. ప్రస్తుతం ఈయన ట్రాన్స్‌పోర్ట్ డిపార్ట్‌మెంట్‌లో జాయింట్ సెక్రటరీగా ఉన్నారు. ఉదయ్ కుమార్‌ను మార్కెటింగ్ శాఖకు మార్చారు. ప్రియాంకను మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవలప్‌మెంట్ శాఖ డిప్యూటీ సెక్రటరీగా మార్చారు. ఈమె ఇప్పటి వరకు సూర్యపేట అడిషనల్ కలెక్టర్‌గా ఉన్నారు. చంద్రశేఖర రెడ్డిని హాకా ఎండీగా బదిలీ చేశారు. ఇప్పుడు ఆయన సహకార శాఖలో జాయింట్ రిజిస్ట్రార్‌గా ఉన్నారు. శ్రీనివాస్ రెడ్డిని మార్క్‌ఫెడ్ ఎండీగా బదిలీ చేశారు. ఇప్పుడు ఈయన వరంగల్ వాణిజ్య పన్నుల విభాగం కమిషనర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు.

## అసెంబ్లీలో కావాలనే రెచ్చగొట్టారు

వచ్చినప్పుడు... భారాస ఎమ్మెల్యేలు ఆటంకం కలిగించారన్నారు. బయటకు చెప్పలేని పదాలతో దూషించారని ఆరోపించారు. వారు మాట్లాడింది మైక్‌లో రికార్డు కాలేదని పేర్కొన్నారు. సీఎంను, తనను కించపరిచే విధంగా మాట్లాడటం వల్లే సహనం కోల్పోయి ఆ వ్యాఖ్యలు చేశానని తెలిపారు. 'నేను చేసిన వ్యాఖ్యలు హైదరాబాద్ వాడుక భాషలోవే... అవి ఎవరికైనా బాధ కలిగిస్తే క్షమాపణ చెబుతున్నా. అధికారం కోల్పోవడం వల్ల భారాస నేతలు ఆవేదనతో రెచ్చగొట్టే వాఖ్యలు చేస్తున్నారు. అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమైనప్పటి నుంచి వారు సభను సజావుగా జరగకుండా అడ్డంకులు సృష్టించారు. గత పదేళ్లుగా ఏనాడూ నా లాంటి వారికి అసెంబ్లీలో మాట్లాడే అవకాశం రాలేదు. భారాస ఎమ్మెల్యేలు అభివృద్ధికి సహకరించి తమ పద్ధతిని మార్చుకోవాలి' దానం నాగేందర్ తెలిపారు.

## కొవ్వాడ ఎర్ర కాలువలను ఆధునీకరణ

సిద్ధం చేస్తున్నామన్నారు. రైతులను ఆదుకునేందుకు కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అనే పథకాలు తీసుకొచ్చారని పురందేశ్వరి అన్నారు. రైతులు ఆదాయాన్ని రెట్టింపు చేసే విధంగా కేంద్రం ఫసల్ బీమా యోజన, కిసాన్ సమ్మాన్ పథకాలు తీసుకొచ్చారన్నారు. రైతులను ఆదుకునేందుకు ఎన్డీఏ ప్రభుత్వం ముందుంటుందన్నారు. సీఎం చంద్రబాబు ప్రభుత్వం రైతులను ఆదుకునే విధంగా పనిచేస్తోందన్నారు. రాష్ట్రంలోనూ కేంద్రంలోని రెండు చోట్ల ఎన్డీఏ ప్రభుత్వం ఉందని.. రైతుల ఆదుకునే విధంగా పనిచేస్తోంద ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి తెలిపారు.

## శ్రీశైలంలో పర్యాటకుల సందడి

పర్యాటకులు తరలివచ్చారు. ఆనకట్ట వద్దకు చేరుకుని శ్రీశైలం జలాశయం రేడియల్ క్రస్ట్‌గేట్ల నుంచి పరుగులు తీస్తున్న కృష్ణమ్మ పరవళ్లను చూస్తూ ఉత్సాహంగా గడిపారు. దీంతో జలాశయం పరిసర మార్గాల్లో వాహనాలు బారులు తీరాయి. తొలుత శ్రీభ్రమరాంబ మల్లికార్జున స్వామి అమ్మవార్లను దర్శించుకున్న భక్తులు, సందర్శకులు ఆ తర్వాత జలాశయం వద్దకు చేరుకుని కృష్ణమ్మ అందాలను వీక్షించారు. దీంతో ఆనకట్టకు ఇరువైపులా వాహనాలు భారీగా రావడంతో ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. లింగాల గట్టు ప్రాంతంలో చేపల విక్రయాలు చేస్తుండటంతో ట్రాఫిక్ మరింతగా పెరిగింది. ఆగస్టు, సెప్టెంబర్ నెలల్లో చేపలు పట్టడంపై నిషేధం ఉన్నా.. లింగాల గట్టు ప్రాంతంలో అధికారులు పట్టించుకోకుండా చోద్యం చూస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. చేపల విక్రయాలు నిషేధిస్తే ట్రాఫిక్ రద్దీ తగ్గుతుందని వాహనదారులు, ప్రయాణికులు చెబుతున్నారు. ఎగువ ప్రాంతాల నుంచి శ్రీశైలం జలాశయానికి వరద ప్రవాహం కొనసాగుతోంది. దీంతో శ్రీశైలం జలాశయం 10 క్రస్ట్ గేట్ల ద్వారా 4,64,740 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. శ్రీశైలం కుడి, ఎడమ గట్టు విద్యుత్ కేంద్రాల్లో విద్యుత్‌ను ఉత్పత్తి చేస్తూ 62,668 క్యూసెక్కుల నీటిని అదనంగా నాగార్జున సాగర్‌కు విడుదల చేస్తున్నారు. ఎగువ పరివాహక ప్రాంతాలైన జూరాల, సుంకేసుల జలాశయాల నుంచి 4,81,246 క్యూసెక్కుల వరద నీరు శ్రీశైలం జలాశయానికి వస్తోంది. శ్రీశైలం జలాశయం నీటి మట్టం శనివారం మధ్యాహ్నం సమయానికి 882.80 అడుగులు, నీటి నిల్వ 203.490 టీఎంసీలుగా నమోదైంది. సహజంగానే వీకెండ్ రోజుల్లో శ్రీశైలం మహా పుణ్య క్షేత్రానికి వచ్చే భక్తులు.. ఇలా రద్దీ విపరీతంగా పెరిగింది. డ్యాం దగ్గర గేట్లు ఎత్తటంతో.. నీటి ప్రవాహాన్ని చూసేందుకు జనం ఎక్కడపడితే అక్కడ తమ వాహనాలు ఆపేస్తుండటంతో.. శ్రీశైలం ఘాట్ రోడ్డుపై ట్రాఫిక్ జాం అయ్యింది. 10 కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. ట్రాఫిక్ పోలీసులు క్లియర్ చేస్తున్నా.. ఎప్పటికప్పుడు భారీగా వస్తున్న వాహనాలతో చాలా నిదానంగా ముందుకు కదిలాయి వాహనాలు. వ్యూ పాయింట్ నుంచి దోమల పెంట వరకు ఫుల్ ట్రాఫిక్ నెలకొంది. శ్రీశైలం ప్రాజెక్ట్ 10 గేట్లు ఎత్తడంతో డ్యామ్ చూసేందుకు పర్యటకుల తాగిడి పెరిగింది. రెయినీ సీజన్‌లో నల్లమల్ల అందాలను వీక్షించడానికి టూరిస్టులు క్యూ కడుతున్నారు. మెయిన్ రోడ్డు పక్కనే వాహనాలు నిలిపడంతో ట్రాఫిక్ కు అంతరాయం కలుగుతుంది. ట్రాఫిక్ క్లియర్ చేసేందుకు శ్రీశైలం పోలీసులు అవస్థలు

## సిద్దిపేట జిల్లాలో అడుగంటుతున్న ప్రాజెక్టులు

పరిస్థితికి చేరుకున్నాయి. గత సంవత్సరం ఇదే ఆగస్టు నెలలో అనంతగిరి రిజర్వాయర్‌లో 3.32 టీఎంసీల నీళ్లు ఉంటే ప్రస్తుతం 0.75 టీఎంసీలు, రంగనాయక సాగర్‌లో 2.38 టీఎంసీలకుగాను ప్రస్తుతం 0.67 టీఎంసీలు, మల్లన్నసాగర్‌లో 18 టీఎంసీలకుగాను ప్రస్తుతం 8.5 టీఎంసీలు, కొండ పోచమ్మ సాగర్‌లో 10 టీఎంసీలకుగాను ప్రస్తుతం 4.5 టీఎంసీలు మాత్రమే ఉన్నాయి. ఒకవైపు రిజర్వాయర్లలో నీళ్లు లేక, మరోవైపు వర్షాలు కురవక రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారు.

పంటలు వేయాలా వద్దా అనే అయోమయంతో రైతులు ఆవేదన చెందుతున్నారు. గత సంవత్సరం ఇదే సమయంతో పోలిస్తే జిల్లాల పంటల సాగు విస్తీర్ణం కూడా తగ్గి పోయింది. కాబట్టి రాజకీయాలు పక్కనబెట్టి మిడ్ మానెర్ నుండి అన్నపూర్ణ రిజర్వాయర్, రంగనాయక సాగర్, మల్లన్న సాగర్, కొండ పోచమ్మ సాగర్‌లకు నీటిని పంపింగ్ చేసేలా ఇరిగేషన్ అధికారులకు వెంటనే ఆదేశాలు జారీ చేయాలని, అదేవిధంగా కాలువల ద్వారా నీటిని విడుదల చేసి ఆయకట్టుకు నీళ్లందించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా రైతాంగం పక్షాన కోరుతున్నానని లేఖలో పేర్కొన్నారు.

## పేదోడి ఆలోచనకు అనుగుణంగా ఇండస్ట్రియల్ పార్కు

రైతులను రాజులుగా చేస్తున్నామని వెల్లడించారు. శనివారం నాడు భూపాలపల్లి జిల్లాలో మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, శ్రీధర్‌బాబు, సీతక్క పర్యటించారు. గాంధీనగర్ ఇండస్ట్రియల్ పార్క్‌కు శంకుస్థాపన చేశారు. వనమహోత్సవం కార్యక్రమంలో మంత్రులు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మీడియాతో మాట్లాడుతూ.. ఎమ్మెల్యేలు కోరిన విధంగాభూములు సాగు చేసుకుంటున్న వారికి పట్టాలు ఇస్తామని తెలిపారు. ఈ నెల చివరి వరకు 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్లను యుద్ధ ప్రాతిపదికన ప్రతి గ్రామానికి ఇస్తామని ఉద్ఘాటించారు. కేసీఆర్ ప్రభుత్వంలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను ఇస్తామని ఇదిగో అదిగో అని మాయ మాటలు చెప్పి పదేళ్లలో కేవలం 1.50 లక్షల ఇళ్లను మాత్రమే కట్టిందని.. కానీ తమ ప్రభుత్వం మొదటి విడతలోనే 4.50 లక్షల ఇళు కట్టిస్తుందని అన్నారు. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణ పేరు ఎత్తలేదని, రాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేశారని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

## సహాయం చేయండి.. బండి సంజయ్‌కు తెలుగు యాత్రికుల మెసేజ్

చిక్కుకుపోయారు. దీంతో పోలీసులు, సహాయక బృందాలు యాత్రికులను హెలీకాప్టర్లతో తరలిస్తున్నారు. అయితే అక్కడి ప్రతికూల వాతావరణం సహాయ చర్యలకు విఘాతం కల్గిస్తున్న పరిస్థితి. స్థానికులకే ప్రాధాన్యతనివ్వడంతో దూరప్రాంత యాత్రికులు అక్కడే నిలిచిపోయారు. దీంతో ఆహారం, నీరు అందక యాత్రికులు ఇబ్బందులు పడుతున్నారు.

బండి సంజయ్‌కు మెసేజ్

కాగా.. కేదార్‌నాథ్ స్వర్గ రోహిణి కాటేజీలో పలువురు తెలుగు యాత్రికులు సహాయం కోరుతూ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కు మెసేజ్ చేశారు. ఆహారం, నీరు దొరక్క ఇబ్బందులు పడుతున్నామని తమకు సహాయం అందించాల్సిందిగా కేంద్రమంత్రిని తెలుగు యాత్రికులు కోరారు. వెంటనే స్పందించిన బండి సంజయ్.. ఉత్తరాఖండ్ అధికార యంత్రాంగంతో మాట్లాడారు. వారిని సురక్షితంగా బయటకి తీసుకొచ్చే ప్రయత్నం చేస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు.

## అసెంబ్లీలో బిఆర్ఎస్ గొంతు నొక్కారు

ప్రభుత్వంపై ఆరోపణలతోనే సభ నడించిందని అన్నారు. అసెంబ్లీని కౌరవ సభలా నడిపించారని వేముల ప్రశాంత్ రెడ్డి మండి పడ్డారు. కళ్లున్న కబోధి రేవంత్ రెడ్డి అని విమర్శించారు. జీరో అవర్ మొత్తం ఎత్తివేశారని, ప్రశ్నోత్తరాలు లేకుండా చేశారని విమర్శించారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు.

సభలో చర్చలకు అవకాశం ఇవ్వలేదని.. ప్రజా సమస్యలపై మాట్లాడదామంటే మైకులు కట్టేశారని.. ఇదేంటని అడిగితే మార్షల్స్‌తో బయటకు తరలించారని మండిపడ్డారు. కేసీఆర్‌ను, బీఆర్ఎస్‌ను తిట్టడానికే అసెంబ్లీని వినియోగించుకున్నారని వేముల ప్రశాంత్ రెడ్డి మండిపడ్డారు. ఏడు నెలల్లోనే రేవంత్ రెడ్డి వికృతరూపం బయటపడిందని విమర్శించారు. రేవంత్ రెడ్డిది ప్రజాపాలన కాదు.. నియంతృత్వ పాలన అని ఎద్దేవా చేశారు. ఇంత అధ్వాన్నంగా సభ ఎప్పుడూ జరగలేదని అక్బరుద్దీన్ కూడా అన్న విషయాన్ని ఆయన గుర్తుచేశారు. కాంగ్రెస్ మిత్రపక్షమని చెబుతున్న ఎంఐఎం కూడా కాంగ్రెస్ తీరును తప్పుబట్టిందని తెలిపారు. రేవంత్ సభా నాయకుడిగా కాకుండా అటవిక రాజులా వ్యవహరించారని అన్నారు. సీఎం ఇష్టారాజ్యంగా సభను తప్పుడు దోవ పట్టించారని విమర్శించారు. ఏ చర్చపై కూడా పూర్తిగా మాట్లాడనివ్వలేదని అన్నారు. హామీలను అమలు చేయడమే లక్ష్యంగా తాము మాట్లాడామని తెలిపారు. రాష్ట్ర బ్జడెట్‌లో ఆరు గ్యారంటీలు, 420 హామీల గురించి ఎక్కడా ప్రస్తావించలేదని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 8 నెలలైనా వంద రోజుల్లో అమలుచేస్తామన్న హామీలు నెరవేర్చలేదని విమర్శించారు. అసెంబ్లీ సాక్షిగా మహిళా ఎమ్మెల్యేలను అవమానించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి అబద్దాలు చెప్పారని అన్నారు. తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత 30 వేల ఉద్యోగాలు ఇచ్చామని సీఎం రేవంత్ రెడ్డి చెబుతున్నారని వేముల ప్రశాంత్ రెడ్డి తెలిపారు. నోటిఫికేషన్ ఇవ్వకుండా ఎక్కడైనా ఉద్యోగాలు భర్తీ చేస్తారా అని ప్రశ్నించారు. కేసీఆర్ ప్రభుత్వం ఉద్యోగులను ఎంపిక చేస్తే.. ఈ ప్రభుత్వం ప్రకటించిందని తెలిపారు. ఒప్పందంలో వ్యవసాయ మోటార్లకు మినహాయింపు ఉందని అన్నారు. ఆ విషయాన్ని సీఎం రేవంత్ రెడ్డి తొక్కిపెట్టి తప్పుదోవ పట్టించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అబద్దాల్లో రేవంత్ రెడ్డికి గిన్నిస్ బుక్ రికార్డు ఇవ్వాలని ఎద్దేవా చేశారు.

## మద్యం మత్తులో ర్యాష్ డ్రైవింగ్

అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. చిన్నారి తల్లిదండ్రులకు తీవ్రగాయాలు అయ్యాయి. అయితే యువకుడు మద్యం సేవించాడని, కారులో సైతం మద్యం బాటిళ్లు ఉన్నట్లు స్థానికులు చెపుతున్నారు. సమాచారం అందుకున్న గోల్కొండ పోలీసులు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్నారు. ప్రమాద సమయంలో కారులో శ్రీనాథ్ ఒక్కడే ఉన్నట్లు గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. అనంతరం బాధితులను ఆస్పత్రికి తరలించారు. ప్రమాదంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## ఉచిత ఆటోమేటిక్ బీపీ మానిటర్ సెంటర్ ఏర్పాటు



సిద్దిపేట అర్బన్ – ప్రభాత సూర్యుడు : ఆటోమేటిక్ బీపీ మానిటర్ సెంటర్లను ప్రజలు ఉచితంగా బీపీ చెక్ చేసుకునే విధంగా గత ప్రభుత్వంలో వైద్య శాఖ మంత్రి అయినటువంటి హరీష్ రావు పైలెట్ ప్రాజెక్టు కింద సిద్దిపేట టౌన్ లో ఐదు సెంటర్లను ప్రారంభించారు. వీటికి ప్రజల నుండి విశేష స్పందన వచ్చింది.. నిత్యం ఎన్నో పనులల్లో బిజి ఉండే ప్రజలు తమ ఆరోగ్యాన్ని కాపాడుకునే దిశగా ఈ ఉచిత ఆటోమేటిక్ బీపీ మానిటర్ సెంటర్లను అందుబాటులోకి తీసుకొచ్చారు. కేవలం ఒక్క నిమిషం లోనే మనం బీపీ చెక్ చేసుకోవచ్చు తద్వారా ఏమైనా తేడా ఉంటే వెంటనే డాక్టర్ ను సంప్రదించి ఆరోగ్యాన్ని రక్షించుకోవచ్చు. ఈ సెంటర్ లు పూర్తిగా జిల్లా కలెక్టర్ అధీనం లో ఉంటాయి. ఇలాంటి సెంటర్లు తెలంగాణ వ్యాప్తంగా అందుబాటులోకి తీసుకురావాలని ప్రజలు కోరుకుంటున్నారు.


## ఎంపిపి, జెడ్పీటీసీ సభ్యులు , ఎంపిటిసి సభ్యుల పదవి విరమణ సన్మాన కార్యక్రమం

-కల్లూరు మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పాలెపు రామారావు అధ్యక్షతన



కల్లూరు ప్రభాత సూర్యుడు : మండల పరిషత్ పరిధిలో ప్రజా ప్రతినిధుల 5 సం,, ల పదవీకాలం పూర్తి అయిన సందర్భంగా శనివారం ఉదయం 9 గం,, లకు, కల్లూరు నగర పంచాయితీ లో గల ఇమేజ్ ఫంక్షన్ హాల్లో సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమం లో భాగంగా మండలాలో ఉన్న గ్రామం పంచాయతీ ల ఎంపీటీసీ లు పాల్గొన్నారు. అలాగే మండల జడ్పీటీసీ కట్టా అజయ్ కుమార్, ఎంపీపీ బీరవెల్లి రఘు,మరియు ఎంపీటీసీ లకు సండ్ర వెంకట వీరయ్య మాజీ శాసన సభ్యులు చేతులు మీదుగా శాలువాలు కప్పి సన్మానం కార్యక్రమం జరిగింది. మండల పరిధిలో ఇతర ప్రజా ప్రతినిధులు, బి అర్ ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.

## వేముల దంపతులకు పెళ్లిరోజు శుభాకాంక్షలు



**రామన్నపేట – ప్రభాత సూర్యుడు** : నార్ముల్ మదర్ డైరీ మాజీ చైర్మన్ గంగుల కృష్ణారెడ్డి హైదరాబాదులోని ఎమ్మెల్యే క్వార్టర్స్ లో నకిరేకల్ నియోజకవర్గం ఎమ్మెల్యే వేముల వీరేశం దంపతుల పెళ్లిరోజు సందర్భంగా వారిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో.. సీనియర్ నాయకులు పున్న జగన్మోహన్, తిమ్మాపురం మహేందర్ రెడ్డి, కేతేపల్లి మాజీ జడ్పిటిసి మల్లికార్జునరావు, చిట్యాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జడల చిన్న మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# చివరి ఆయకట్టుకూ సాగు నీరందిస్తాం

- మాది రైతు పక్షపాత ప్రభుత్వం
- అందుకే వరుణదేవుడు కరుణించి.. ప్రాజెక్టులు నింపి దీవించాడు
- కేసీఆర్ ధరణి తో రైతులు పదేళ్లు గోస పడ్డారు
- సాగు భూముల పరిష్కారానికి ఆదర్శంగా మేము త్వరలో కొత్త పథకం ప్రారంభిస్తాం
- రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి
- పాలేరు రిజర్వాయర్ నుంచి పాతకాల్వకు, భక్త రామదాసు ప్రాజెక్టు నుంచి ఆయా మండలాలకు సాగు జలాలు విడుదల చేసిన శీనన్న





ఖమ్మం, (ప్రభాత సూర్యుడు) : ఈ వ్యవసాయ సీజన్ కాలానికి ఆయకట్టు పరిధిలో చివరి ఎకరాకు కూడా సాగునీరు అందిస్తామని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. శనివారం ఆయన పాలేరు రిజర్వాయర్ వద్ద కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, ఎన్నెస్పీ అధికారులతో కలిసి ప్రత్యేక పూజలు చేసి గేటు ఎత్తి పాతకాల్వకు జలాలు విడుదల చేశారు. అనంతరం ఎర్రగడ్డ వద్ద భక్త రామదాసు ఎత్తిపోతల పథకం నుంచి ఈ ప్రాజెక్టు పరిధిలోని మండలాల కు సాగునీరు విడుదల చేశారు. ఇక్కడ ప్రాంగణంలోమొక్కనాటాక..మీడియా తో మాట్లాడారు.రాష్ట్రంలో ఇంది రమ్మ ప్రభుత్వం వచ్చాక.. దేవతల దీవెనలు కూడా దక్కి..మంచి వర్షాలు కురిశాయని, కృష్ణా పరివాహక పరిధిలో శ్రీశైలం నిండిందని, నాగార్జున సాగర్ పూర్తి దశకు చేరిందని అన్నారు. గత బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో జూలై చివరి నాటికి నాగార్జునసాగర్ లోకి ఈ స్థాయిలో జలాలు చేరలేదని అన్నారు. సాగర్ కాల్వ వెంట లోటుపాట్లు తెలెత్తకుండా నిరంతరం పర్యవేక్షించాలని ఎన్ ఎస్ పీ అధికారులను ఆదేశించారు.

**రైతులకు మేలు చేయాలన్నదే మా లక్ష్యం**

రాష్ట్రంలోని రైతులకు మేలు చేయాలని, వారిని రాజులను చేయాలన్నదే తమ ప్రభుత్వ లక్షమని రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. అందుకే రూ.31 వేల కోట్లతో రుణమాఫీని అమలు చేస్తున్నామని అన్నారు. దేశంలో ఇంత తక్కువ కాలంలో సాగుదారుల సంక్షేమానికి కృషి చేసిన ప్రభుత్వ%శీ% మరొకటి లేదని తెలిపారు.

**అప్పుడంతా భారమే..**

గత బీఆర్ఎస్ పాలనలో రూ. 7లక్షల 16 వేల కోట్ల అప్పుల భారాన్ని ప్రజలపై మోపారని మంత్రి పొంగులేటి విమర్శించారు. అప్పుడు ప్రభుత్వ ఉద్యోగులకు ఒకటో తారీకున జీతాలు ఇవ్వలేని దుస్థితి ఉండేదని అన్నారు. తాము అధికారంలోకి వచ్చాక రోజుకు 16, 17 గంటలు కష్టపడుతూ.. ఆర్థిక వ్యవస్థను గాడిలోకి తెస్తున్నామని అన్నారు.

**ధరణి.. ఇక బంగాళాఖాతంలోకే..**

గత ముఖ్యమంత్రి కేసీఆర్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్ కుమార్ కలిసి.. రైతులను నిలువునా ముంచేలా.. ధరణి ని ప్రవేశపెట్టి రైతులను గోస పెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. తాము అధికారంలోకి వచ్చాక దీనిని బంగాళాఖాతంలో కలిపేస్తామని.. అప్పటి పీసీసీ అధ్యక్షుడిగా రేవంత్ రెడ్డి ప్రకటించారని.. ఇప్పుడు అధికారంలోకి వచ్చాక తమ ప్రభుత్వం జాతీయ స్థాయిలో సర్వే చేపట్టి.. అందరికీ ఆమోదయోగ్యంగా.. ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచే సరికొత్త పథకాన్ని త్వరలోనే ప్రవేశపెడతామని ప్రకటించారు. ఈ కార్యక్రమాల్లో..: మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ ఛార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి, సీనియర్ నాయకులు రామ సహాయం నరేష్ రెడ్డి, చావా శివరామకృష్ణ, తిరుమలాయపాలెం జెడ్పీటీసీ బెల్లం శ్రీనివాస్, కూసుమంచి, తిరుమలాయపాలెం ఎంపీపీలు బాణోతు శ్రీనివాస్, బోడా మంగీలాల్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు మట్టే గురవయ్య, మాజీ ఎంపీపీలు జూకూరి గోపాలరావు, కొప్పుల అశోక్, నాయకులు జొన్నలగడ్డ రవి, బజ్జూరి వెంకటరెడ్డి, మంకెన వాసు, రామిరెడ్డి, అజ్మీర అశోక్ నాయక్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు, పొంగులేటి అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కస్టమర్లకు హె డి ఫ్ సీ బిగ్ అలర్ట్

విశాఖపట్నం జిల్లా ప్రతినిధి ఆగస్టు : 03 (**ప్రభాత సూర్యుడు**) :ఇండియాలో రోజు రోజుకీ యూపీఐ చెల్లింపులు పెరిగిపోతున్నాయి. ఈ క్రమంలోనే దేశంలోని అతిపెద్ద ప్రైవేట్ బ్యాంక్ హె డి ఫ్ సీ బిగ్ తన కస్టమర్లకు షాకింగ్ వార్త చెప్పింది. ఈ నెల 4న తమ బ్యాంక్ ఆన్ లైన్ లావాదేవీలు అర్ధరాత్రి 12 గంటల నుంచి 3గం వరకు పనిచేయవని తెలిపింది. సిస్టమ్ నిర్వహణ పనులు జరుగుతాయని, ఆ సమయంలో అన్ని చెల్లింపులు నిలిపివేయబడుతాయని వినియోగదారులకు నోటిఫికేషన్ జారీ చేసింది.

HDFC BANK

## వయనాడు వరద బాధితులను ఆదుకోండి

- మండల సిపిఐ ఆధ్వర్యంలో విరాళాల సేకరణ
- సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల యాదిరెడ్డి



**అబ్దుల్లాపూర్ మెట్ – ప్రభాత సూర్యుడు** :కేరళ రాష్ట్రంలోని వయనాడు వరద బాధితులకు సహాయంగా దాతలు విరాళాలు ఇచ్చి ఆదుకోవాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల యాదిరెడ్డి విజ్ఞప్తి చేశారు. వయనాడు వరద బాధితులకు అండగా సిబిఐ పార్టీ అబ్దుల్లాపూర్ మెట్ మండల సమితి ఆధ్వర్యంలో శనివారం అబ్దుల్లాపూర్ మెట్ మండల కేంద్రంలో విరాళాలు సేకరించారు. భారీ వరదల కారణంగా వందలాది మంది ప్రజలు ప్రాణాలు కోల్పోయారని, వేలాది కుటుంబాలు రోడ్డున పడ్డాయని, భారీ ఆస్తి నష్టం జరిగిందని తెలిపారు. వరద బాధిత కుటుంబాలకు అండగా దాతలు విరాళాలు అందించాలని ఈ సందర్భంగా కోరారు. తమకు తోచిన విధంగా ధన, వస్తు రూపేనా సహాయం అందించవచ్చు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో సిపిఐ మండల పార్టీ సహాయ కార్యదర్శి అజ్మీర్ హరిసింగ్ నాయక్, యేశాల నర్సింహా, నాగవల్లి యాదగిరి పి. సైదులు, దూపం నిరంజన్,కామిల్ల చందన,తైలి మధు, బిచ్చు నాయక్, లక్ష్మి, ప్రియ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ పై సుప్రీంకోర్టు తీర్పు హర్షణీయం


- ఉప కులాల వారీగా జనాభా ప్రతిపాదికన అమలు చేయాలి
- సుప్రీమ్ కోర్టు తీర్పును గౌరవిస్తూ రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందిస్తూ త్వరలోనే అమలు చేస్తామనడం గర్వించదగ్గ విషయం
- అంబేద్కర్ యువజన సంఘం గ్రామ శాఖ అధ్యక్షుడు మేడి కృష్ణ



**రామన్నపేట – ప్రభాత సూర్యుడు** : ఎస్సీ వర్గీకరణ పై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు, అందుకు సానుకూలంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్పందించిన తీరు హర్షించదగినదని అంబేద్కర్ యువజన సంఘం బోగారం గ్రామ శాఖ అధ్యక్షుడు మేడి కృష్ణ ఒక ప్రకటనలో అన్నారు. ఈ సందర్భంగా మేడి కృష్ణ మాట్లాడుతూ.. ఎస్సీ వర్గీకరణ పై సుప్రీంకోర్టు తీర్పు హర్షించదగ్గ విషయమని, 23 సంవత్సరాల సుదీర్ఘ పోరాట పటిమతో మందకృష్ణ మాదిగ ఏ,బి,సి,డి వర్గీకరణ పై ఎన లేని పోరాటం చేసిన యోధుడని కొనియాడారు. నేడు జాతి కొరకు తన జీవితాన్ని పణంగా పెట్టి, హక్కులు సాధించుకున్న ఘన చరిత్ర మందకృష్ణ మాదిగదని, ఆయన పోరాటం ఢిల్లీ వరకు వెళ్లి ఎస్సీ వర్గీకరణ సాధించుకుంటానని ఎన్ని రోజులైనా నా పోరాటం విరమించేది లేదని పట్టు వదలని విక్రమార్కుడిలా పోరాట పటిమను చూపించి సాధించుకున్న ఘనుడు మందకృష్ణ మాదిగని పేర్కొన్నారు. ఈ యొక్క తీర్పును గౌరవిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందిస్తూ అమలు చేస్తామని హామీ ఇవ్వడం ఎంతో గర్వించదగ్గ విషయమని, పారదర్శకంగా అమలు చేయాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరారు.

## వృత్తి శిక్షణ పొందిన మహిళలకు ఈ నెల 06వ తేదీన సింగరేణి పాఠశాలలో పరీక్షలు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, : 2023-24 సంవత్సరం లో సింగరేణి సేవాసమితి కార్పొరేట్ ఏరియా ఆధ్వర్యంలో ఫ్యాషన్ డిజైనింగ్, టైలరింగ్, బ్యూటీషియన్, మగ్గం మొదలగు వృత్తి శిక్షణ కోర్సులను పూర్తి చేసిన మహిళలకు ఈ నెల 06 వ తేదీ ఉదయం 10 గంటల నుండి 12 గంటలవరకు కొత్తగూడెం సింగరేణి ఉన్నత పాఠశాలలో నిర్వహించే పరీక్షల కు తప్పకుండా హాజరు కావాలని, ఈ పరీక్షలలో ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులకు ఖాదీ గ్రామోద్యోగ్ మహా విద్యాలయ- హైదరాబాద్ వారిచే సర్టిఫికెట్లు అందచేయబడునని జనరల్ మేనేజర్ (పర్సనల్) వెల్ఫేర్ అండ్ ఆర్సి పి.సామ్యూల్ సుధాకర్ తెలియ జేశారు.



# ద్వారకపురి కాలనీ లైన్ వన్ కాలనీవాసులు సిసి రోడ్డు లేక అవస్థలు

## - త్వరలో పనులకు శ్రీకారం కౌన్సిలర్ ఎద్దు లక్ష్మీనగేష్ యాదవ్

శామీర్ పేట్, (ప్రభాత సూర్యుడు) : తుంకుంట మున్సిపాలిటీ పరిధిలోని ఏడవ వార్డులో ద్వారకపురి కాలనీ లైన్ వన్ కాలనీవాసులు సిసి రోడ్డు లేక అవస్థలు పడుతున్నామని ఏడవ వార్డు కౌన్సిలర్ ఎద్దులక్ష్మీనాగేష్ యాదను కలిసి శనివారం నాడు ఆమెను కలిసి మొరపెట్టుకున్నారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ ఎద్దు లక్ష్మి నగేష్ యాదవ్ వెంటనే పనులు మున్సిపల్ దృష్టికి తీసుకువెళ్లి నిధులు మంజూరు చేయించి సమస్యను పరిష్కరిస్తానని తెలిపారు. ఇప్పటివరకు కాలనీలోని ఎన్నో సమస్యలు పరిష్కరించి నిరంతరం కాలనీ అభివృద్ధి కొరకు కృషి చేస్తున్నందున ఎద్దులక్ష్మినాగేష్ ఘనంగా సన్మానించడం జరిగింది.

# పునరావాస కేంద్రాల సందర్శన

## - 24 కుటుంబాలకు పాలు పంపిణీ

## - తహాశీల్దార్ & ఎగ్జిక్యూటివ్ మేజిస్టేట్ సయ్యద్ మౌలానా ఫాజిల్







వి.ఆర్.పురం, (ప్రభాత సూర్యుడు) : పునరావాస కేంద్రాల్లో చిన్నపిల్లలకు 24 కుటుంబాలకు1 లీటర్ చొప్పున పాలు పంపిణీ చేశామని తహాశీల్దార్%�", %ఎగ్జిక్యూటివ్ మేజిస్టేట్,%%సయ్యద్ మౌలానా ఫాజిల్,స్పష్టంచేశారు.శనివారం సాయంత్రం పునరావాస కేంద్రాలు పరిశీలించారు.అనంతరం,ఆయన మాట్లాడుతూ చిన్నపిల్లలు రాత్రి వేళల్లో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. అత్యవసరమైతే! కార్యాలయంలో సంప్రదించాలని కోరారు.త్రాగునీరు సక్రమంగా అందుతుందా!వరద సహాయం 3000/రూపాయలు, తీసుకున్నారా!బియ్యం, నిత్యావసర సరుకుల ఇచ్చారా! అని అడిగి తెలుసుకున్నారు. మీకేవైనా ఇబ్బందులు ఉంటే కార్యాలయంలోఅందుబాటులో ఉంటాను,అని ఆయన తెలిపారు. ఈపంపిణీ కార్యక్రమంలో రెవిన్యూ ఇబ్బంది బాధితులు పాల్గొన్నారు.

# వికలాంగుల పునరావాస కేంద్రంలో మనో ప్రగతి

కేశంపేట, (ప్రభాత సూర్యుడు) : శనివారం మండల కేంద్రంలో ఉన్న మానసిక వికలాంగుల పునరావాస కేంద్రం ఎన్ హెచ్ సి లో " మనో ప్రగతి " క్యాంపు నిర్వహించడం జరిగింద న్నారు ఏపిఎం భగవంతు.ఈ సమావేశానికి జిల్లా నుండి ప్రొఫెషనల్ స్పీచ్ థెరఫీస్ట్ సురక్షిత,స్పెషల్ ఎడుకేటర్ కవిత,సెంటర్ నిర్వాకుడు సీసీ నర్సింహా,యాక్టీవిస్ట్ వసంత, ఇఐ సీఆర్పీ అనిత,ఆయా,పిల్లలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# వాతావరణ కాలుష్యాన్ని నివారించేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

## - రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డి సి ఎం ఎస్ చైర్మన్ కొత్వాల

## - పాండురంగాపురంలో మొక్కలు నాటిన కొత్వాల






భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి (ప్రభాత సూర్యుడు) : వాతావరణ కాలుష్యాన్ని నివారించేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని డి సి ఎం ఎస్ చైర్మన్, రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పాల్వంచ మండలం పరిధిలోని పాండురంగా పురం గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వనమహోత్సవంలో భాగంగా పాల్వంచ సొసైటీ ఆధ్వర్యంలో శనివారం చేపట్టిన కార్యక్రమంలో కొత్వాల పాల్గొని పాండురంగాపురం గ్రామంలోని హైస్కూల్, రైతు వేదికల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కలను నాటడం సామజిక బాధ్యతగా అందరు స్వీకరించాలని అన్నారు. నాటిన మొక్కలను పరిరక్షించి, పర్యావరణాన్ని కాపాడాలని కోరారు. అతివృష్టి, అనావృష్టి వలన రైతాంగం ఇబ్బందులు పడుతుందని, దానికై మొక్కలను నాటాలని అన్నారు. కొత్వాలను సన్మానించిన పాండురంగాపురం హైస్కూల్ ఉపాధ్యాయులు పాండురంగాపురం పర్యటనకు వచ్చి హైస్కూల్ ను సందర్శించిన కొత్వాల ను ఉపాధ్యాయులు శాలువా, బొకేలతో సత్కరించి, సన్మానించారు. విద్యార్థులతో విద్య భ్యాసం వివరాలను కొత్వాల అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమాల్లో సొసైటీ వైస్ చైర్మన్ కాంపెల్లి కనకేష్, ఎంపీటీసీ భూక్యా శంకర్, డైరెక్టర్లు మైనేని వెంకటేశ్వరరావు, చౌగాని పాపారావు, భూక్యా కిషన్, మాజీ డైరెక్టర్ ఆడెపు చిన్న వెంకట్రామయ్య, సీఈఓ జి లక్ష్మీనారాయణ, గ్రామస్థులు జీవం రెడ్డి, సామ వెంకట్ రెడ్డి, పిట్టల రామారావు, లింగా శ్రీను, పిట్టల వెంకన్న, అనుబ్రోలు రాధాకృష్ణ, చిన్నంశెట్టి సత్యనారాయణ, హుస్సేన్, కోటి బసవయ్య, లాలూ నాయక్, బిచ్చా నాయక్, కొప్పుల బక్కిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు కందుకూరి రాము తదితరులు పాల్గొన్నారు.

# ఉభయ తెలుగు రాష్ట్రాల ఆహ్వాన నాటికల పోటీల బ్రోచర్ను విడుదల చేసిన తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క



ఖమ్మం, (ప్రభాత సూర్యుడు) : శనివారం నాడు చింతకాని మండలం లోని రైతు వేదికల్లో ఒక సమావేశంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో నెల నెల వెన్నెల7వ వార్షికోత్సవ ఖమ్మం భక్త రామదాసు కళాక్షేత్రంలో ఉభయ తెలుగు రాష్ట్రాల ఆహ్వాన సంఘ నాటికల పోటీల బ్రోచర్ను తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క గారు ఈరోజు విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మూడు రోజుల్లో జరిగే నాటికల పోటీలు విజయవంతం కావాలని తెలంగాణలో ఉన్న ప్రతి కళాకారుడు ఈ నాటిక పోటీల్లో పాల్గొని వీక్షించాలని ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం గారు అన్నారు అదేవిధంగా ఈ మూడు రోజుల పోటీలలో ఏదో ఒక రోజు నేను కూడా పాల్గొని కళాకారులకు కళాభిమానులకు సహకరిస్తానని ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు బట్టి విక్రమార్క గారు అన్నారు ఈ కార్యక్రమంలో అదేవిధంగా ఖమ్మం జిల్లా కలెక్టర్. ముజమ్మిల్ ఖాన్, కళాపరిషత్ చైర్మన్ డాక్టర్ నాగబత్తిని రవి, నెలనెలా వెన్నెల నిర్వాహకులు %ూ%.సుబ్రహ్మణ్య కుమార్, మోటమర్రి జగన్మోహన్రావు, తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు

# ఆగస్ట్ 5కు స్వచ్ఛదానం పచ్చదనం కార్యక్రమం ప్రారంభం

## - సికింద్రాబాద్ జోనల్ కమిషనర్ రవి కిరణ్




సికింద్రాబాద్ జిల్లా, (ప్రభాత సూర్యుడు) :3బీ చీఫ్ సెక్రటరీ మరియు జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్ సూచనల మేరకు, స్వచ్ఛదానం - పచ్చదనం కార్యక్రమానికి సంబంధించి ఒక సమావేశా న్ని సికింద్రాబాద్ జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్ రవికిరణ్ నిర్వహించారు. ఈ కార్యక్రమం ఈనెల 5వ తేదీన ప్రారంభించబడుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమం ఈనెల 5వ తేదీ నుండి 9వ తేదీ వరకు ప్రతిరోజుఉదయం 7.45 నుండి మధ్యాహ్నం 1.45 గంటల వరకు నిర్వ హించబడుతుంది అని వివరించారు. క్రింది రాసిన విధంగా షెడ్యూల్ చేశారని తెలిపారు. 5 వ తేదీన అన్ని జివిపిలు, సి&డి వేస్టేజ్ను క్లియర్ చేయడం మరియు ఎస్ఏటి గృహాలకు ఆర్డబ్ల్యూఏ మరియు స్లమ్ అసోసియేషన్ అటాచ్మెంట్ చేయడం. 6వ తేదీన ఆరోగ్యం, ఫాగింగ్ దోమల పెంపకం మూలాల తొలగింపు మరియు కుక్కలకు టీకాలు వేయడం. 7వ తేదీన నీటి వనరులు మరియు సరస్సులు, 8వ తేదీన కాలువలు, నాలాలు మరియు నీటి ముంపు ప్రాంతాలు, 9వ తేదీన వనమహోత్సవం, ఉద్యానవనాలు మరియు పచ్చని వేస్టేజ్ ను తొలగింపు.వి.సమ్మయ్య, డిసి-30, ఎ.మారుతి దివాకర్, డిసి-16, రాజ్ కుమార్, డి. డైరెక్టర్ పార్క్స్, దుర్గా ప్రసాద్, సీనియర్ ఎంటమాలజిస్ట్, పాల్గొన్నారు.

# రైతు రాజ్యం కాంగ్రెస్ తోనే సాధ్యం

## -మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ సీనియర్ నాయకుడు కంఠం కృష్ణారెడ్డి




శామీర్ పేట్,(ప్రభాత సూర్యుడు) :కాంగ్రెస్ తోనే రైతురాజ్యం సాధ్యమని, సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు. ఇచ్చిన హామీలను అమలు చేయడం జరుగుతుందని మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ సీనియర్ నాయకుడు, అలియాబాద్ గ్రామం మాజీ సర్పంచ్ కంఠం కృష్ణారెడ్డి పేర్కొన్నారు. శనివారం శామీర్ పేట మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే పేదప్రజల ప్రభుత్వమని వివరించారు. సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను విడదలవారీగా అమలు చేయడం జరుగుతుందన్నారు. ఆరు గ్యారంటీలను అమలు చేయడంతో పాటు రైతులకు ఇచ్చిన హామీ మేరకు రెండు లక్షల రుణమాఫీ చేశారని పేర్కొన్నారు. రైతు రాజ్యం సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. గత ప్రభుత్వ హయాంలో లక్ష రుణమాఫీ చేయలేక రైతులు ఇబ్బందికి గురి చేశారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వమని రైతు అని, రుణమాఫీతో అది సాధ్యమైందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయడం జరుగుతుందన్నారు. త్వరలోనే పేదలకు ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులేని వాళ్లకు రేషన్ కార్డులతో పాటు మిగతా ఇచ్చిన హామీలను కూడా నెరవేర్చడం జరుగుతుందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలను, అభివృద్ధిని చూసి ఒర్వలేకనే ప్రతిపక్షాలు లేనిపోని ఆరోపణలు చేయడం ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. ప్రతిపక్షాలు ఎన్ని ఆరోపణలు చేసిన పదేళ్ల కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏమీ చేయరని తెలిపారు.

# అంగన్వాడి కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు



మిడ్జిల్, (ప్రభాత సూర్యుడు) : మిడ్జిల్ మండల పరిధిలోని మసి గుండ్లపల్లి గ్రామంలో అంగన్వాడి ఆధ్వర్యంలో శనివారం తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడి టీచర్ రాణి ఏఎన్ఎం నీలమ్మ మాట్లాడుతు పుట్టిన ప్రతి బిడ్డకు ముర్రుపాలు పట్టించడంతో ఆరోగ్యంగా ఉంటారని ప్రతి ఒక్క గర్భవతులు. బాలింతలు. ప్రభుత్వం అంగన్వాడి ల ద్వారా పంపిణీ చేసిన పౌష్టికా ఆహారాలను తీసుకోవాలని అంగన్వాడి సెంటర్ లో అందించే భోజనాన్ని స్వీకరించి తల్లి బిడ్డలు ఆరోగ్యంగా ఉండాలని అన్నారు. అంగన్వాడి టీచర్లు అందించే సరుకులను ప్రతి ఒక్క తల్లి బిడ్డలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా లావణ్య. ఆశ యాదమ్మ. తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా హరితా ధన్ రాజ్ గౌడ్ జన్మదిన వేడుకలు



తుర్కయంజాల్, (ప్రభాత సూర్యుడు) : తూర్కయంజాల్ పురపాలక సంఘం వైస్ చైర్మన్ గుండ్ల పల్లి హరిత ధన్ రాజ్ గౌడ్ జన్మదిన వేడుకలను పార్టీ శ్రేణులు, నాయకులు ఘనంగా నిర్వహించారు. పురపాలక సంఘం పరిధిలోని24 వ వార్డు లోని కే. కే ఫంక్షన్హాల్ లో సోమవారం నిర్వహించిన వేడుకలకు ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగా రెడ్డి, టె స్కాబ్ వైస్ చైర్మన్ కొత్త కుర్మా సత్తయ్య, కౌన్సిలర్లు, పార్టీ నేతలు పెద్దసంఖ్యలో హాజరయ్యారు. కాంగ్రెస్ శ్రేణులు, అభిమానులు గజమాలతో హరిత ధన్ రాజ్ గౌడ్ ను సన్మానించి కేక్ కట్ చేసి నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు.

PRINTED, PUBLISHED & OWNED BY CHERUKU UPENDAR, PRINTED AT AKSHAYA PRINTERS, H.NO.7-83/2, HANUMAN NAGAR COLONY, KUNTLOOR (V), ABDULLAPURMET (M), HAYATH NAGAR-501 505, RANGAREDDY DIST/HYDERABAD CITY, TELANGANA. EDITOR: CHERUKU UPENDAR, PUBLICATIONS AT HAMSA PUBLICATIONS, H.NO.7-83/2, HANUMAN NAGAR COLONY, KUNTLOOR (V), ABDULLAPURMET (M), HAYATH NAGAR-501 505, RANGAREDDY DIST/HYDERABAD CITY, TELANGANA. EMAIL: PRABHATHASURYUDUEDITOR@GMAIL.COM, RNI: TELTEL12215